ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.11.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత, కెనడా దేశాలు ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచడానికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) కోసం చర్చలను వేగవంతం చేస్తాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
2. గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు సాయంత్రం కురుక్షేత్రాన్ని సందర్శిస్తారు.
3. ప్రముఖ బాలీవుడ్ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర ఈ ఉదయం ముంబైలోని తన నివాసంలో కన్నుమూశారు.
4. గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో భారత్ 201 పరుగులకే ఆలౌట్ అయింది.

--------------------

**GOYAL - CANADA**

భారత, కెనడా దేశాలు ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచడానికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) కోసం చర్చలను వేగవంతం చేస్తాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో ఇండో-కెనడియన్ బిజినెస్ ఛాంబర్‌ను ఉద్దేశించి గోయల్ మాట్లాడుతూ.. కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన ఇంధనం, అణుశక్తి రంగాల్లో కెనడాతో భారత్ సహకరిస్తుందని అన్నారు.

**Byte - Piyush Goyal**

జి 20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రెండు దేశాల ప్రధానుల మధ్య ఇటీవల జరిగిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ గోయల్... 2030 నాటికి సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం,

ద్వైపాక్షిక వాణిజ్యం కోసం చర్చలు ప్రారంభించాలని ఇరువురు నాయకులు అంగీకరించారని చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారే ప్రయాణంలో భాగస్వాములు కావాలని మంత్రి కెనడా వాణిజ్యవేత్తలను కోరారు.

**NSD**

------------------------

**PM - KURUKESHETRA**

గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు సాయంత్రం కురుక్షేత్రాన్ని సందర్శిస్తారు. ఈ సందర్భంగా మోదీ ఒక ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును విడుదల చేస్తారు. ఈ దివస్‌ను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా స్మారక దినాన్ని పాటిస్తుంది. ప్రధానమంత్రి తన పర్యటన సందర్భంగా కొత్తగా నిర్మించిన పాంచజన్య భవనాన్ని కూడా ప్రారంభిస్తారు. సాయంత్రం దేశంలోని అత్యంత పవిత్రమైన తీర్థయాత్ర స్థలాలలో ఒకటైన బ్రహ్మ సరోవర్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**NSD**

------------------------

**RIJIJU-BHUTAN PM**

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేను కలిశారు. ఈ చర్చలు భారత్-భూటాన్ మధ్య ఉన్న స్నేహం, విలువలను ప్రతిబింబిస్తాయని మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. భూటాన్ కు తీసుకువెళ్లిన బుద్ధుని పవిత్ర అవశేషాలను తిరిగి తీసుకువచ్చే ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. భూటాన్ నిర్వహించే గ్లోబల్ పీస్ ప్రార్థన ఉత్సవానికి ప్రత్యేక చిహ్నంగా భారత్ నుండి అవశేషాలను తాషిచోడ్జోంగ్‌లోని గ్రాండ్ కుయెన్రే హాల్‌లో ప్రతిష్టించారు.

**NSD**

------------------------

**SHIVRAJ- AGRONOMY CONGRESS**

రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం సమగ్ర వ్యవసాయంపై దృష్టి సారిస్తోందని వ్యవసాయం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఆరవ అంతర్జాతీయ వ్యవసాయ శాస్త్ర కాంగ్రెస్ ప్రారంభోత్సవంలో చౌహాన్ మాట్లాడుతూ.. సన్నకారు రైతులు సమగ్ర వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు సమగ్ర వ్యవసాయానికి సంబంధించిన ప్రణాళికను రూపొందించాలని ఆయన వ్యవసాయ శాస్త్రవేత్తలను మంత్రి కోరారు.

**NSD**

------------------------

**HARYANA-RAJNATH**

భగవద్గీత సందేశం భారత్ సరిహద్దులకే పరిమితం కాదని, ఇది సార్వత్రిక గ్రంథం అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భగవద్గీతలో పేర్కొన్న విధంగా "స్వధర్మం" అనే అంశంపై కురుక్షేత్ర విశ్వవిద్యాలయం, విదేశాంగ మంత్రిత్వ శాఖ, కురుక్షేత్ర అభివృద్ధి బోర్డు సంయుక్తంగా ఈరోజు నిర్వహించిన అంతర్జాతీయ గీతా సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. భగవద్గీత మనందరి జీవితాలను ప్రభావితం చేసిందని, హర్యానా ప్రభుత్వం భగవద్గీత ప్రచారానికి పూర్తిగా మద్దతు ఇస్తోందని, మన యువ తరం చైతన్యాన్ని మేల్కొల్పడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయిని ఆయన అన్నారు. గీత బోధనలు మానవాళి అభ్యున్నతి కోసం 5 వేల సంవత్సరాల క్రితం ఇవ్వబడిన జ్ఞానం అని రక్షణ మంత్రి అన్నారు. పహల్గామ్ సంఘటనను ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ సింగ్.. భారత్ శాంతికి అనుకూలంగా ఉందని, కానీ మన సహనాన్ని మన బలహీనతగా భావించిన వారికి, గీత సందేశంతో ప్రేరణ పొందిన భారతీయులు ఆపరేషన్ సింధూర్‌తో వారికి తగిన సమాధానం ఇచ్చారని అన్నారు.

**BYTE – RAJNADH SINGH**

**NSD**

-------------------------

**ధర్మేంద్ర**

ప్రముఖ బాలీవుడ్ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ధర్మేంద్ర ఈ ఉదయం ముంబైలోని తన నివాసంలో కన్నుమూశారు. 89 ఏళ్ల ఆయన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఈ నెల మొదటివారంలో బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరారు. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ధర్మేంద్ర నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర 1960లో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆయన బహుముఖ ప్రజ్ఞ కారణంగా సూపర్‌స్టార్ అయ్యారు. ఆయన కెరీర్‌లో 300 కి పైగా సినిమాలు ఉన్నాయి.

**NSD**

-------------------------

**ధర్మేంద్ర సంతాపాలు**

ధర్మేంద్ర మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తమ నటనతో దశాబ్దాల తరబడి ప్రేక్షకులను అలరించారని రాష్ట్రపతి నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర మరణంతో భారతీయ సినిమాలో ఒక యుగం ముగిసిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ ధర్మేంద్ర మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన అత్యుత్తమ నటనతో ఆరు దశాబ్దాలుగా ప్రజలను రంజింపచేశారని, ఆయన మరణం భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**SHAH - LACHIT**

అహోం జనరల్ లచిత్ బర్ఫుకాన్ జయంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఆయనకు నివాళులు అర్పించారు. లచిత్ బర్ఫుకాన్ అచంచలమైన దేశభక్తి, అజేయ శౌర్యం,

అసమానమైన సైనిక నాయకత్వం - అస్సాం, ఈశాన్యంలోని మిగిలిన ప్రాంతాలను మొఘలుల దాడి నుండి రక్షించడమే కాకుండా ఈ ప్రాంతం విలువైన సాంస్కృతిక వారసత్వాన్ని కూడా కాపాడిందని అమిత్ షా అన్నారు. లచిత్ బర్ఫుకాన్ జీవితం దేశభక్తులకు స్ఫూర్తిదాయకమైన నిలుస్తుందని సామాజిక మాధ్యమ పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

------------------------

**IRISET**

రైల్వే భద్రతను సుస్థిరం చేయటంలో ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్స్ (IRISET) కీలక పాత్ర పోషిస్తోందని అంతరిక్ష విభాగం కార్యదర్శి Dr V నారాయణన్ అన్నారు. సికింద్రాబాద్ లోని IRISET 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... విస్తృత రైల్వే నెట్ వర్క్ లో, భద్రతకు ప్రాధాన్యతతో నిరాటంకంగా సేవలు అందించటంలో IRISET అమూల్య సేవలు అందిస్తోందని ఇందుకు అంతరిక్ష రంగంలో నెలకొన్న ప్రగతి దోహదం చేసిందని చెప్పారు.

**(SB - NARAYANAN)**

**DESK**

------------------------

**EVE MEN'S CRICKET**

గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో భారత్ 201 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లో 489 పరుగులు చేసి 288 పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచింది. కాగా 3వ రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో వికెట్ నష్టపోకుండా 26 పరుగులు చేసింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు 314 పరుగుల ఆధిక్యంలో ఉంది.

**NSD**

------------------------

**BS 24.11.2025**

**PM - KURUKESHETRA**

Prime Minister Narendra Modi will visit Kurukshetra tomorrow evening to participate in a special programme commemorating the 350th Shaheedi Diwas of Guru Tegh Bahadur Ji. During the programme, Mr Modi will release a special coin and commemorative stamp marking the 350th Shaheedi Diwas of revered Guru. To honour the 350th Shaheedi Diwas of Guru Tegh Bahadur, Central Government is observing a year-long commemoration.

During his visit, the Prime Minister will also inaugurate a newly constructed building Panchjanya, which has designed in honour of the sacred conch of Lord Krishna. Later in the evening, Mr Modi will perform Darshan and Pooja at Brahma Sarovar, one of country's most sacred pilgrimage sites, associated with the divine revelation of the Srimad Bhagavad Gita. This visit coincides with the ongoing International Gita Mahotsav, which is currently being held in Kurukshetra from 15th November to 5th December.

**DIPENDRA/1306**

**BS DP-1 24.11.2025**

**SHAH - LACHIT**

Union Home Minister Amit Shah today paid tributes to Ahom General Lachit Barphukan on his birth anniversary. Mr Shah said, Lachit Barphukan's unflinching patriotism, invincible valor, and unparalleled military leadership not only shielded Assam and the rest of the Northeast from the onslaught of the Mughals but also secured the region's precious cultural heritage. In a social media post, Mr Shah said that Lachit Barphukan's life will remain a lighthouse of inspiration for patriots forever.

**DIPENDRA/1235**

**BS DP-I**
**24.11.2025**

**GOYAL - CANADA**

Commerce and Industry Minister Piyush Goyal has said that India and Canada will fast-track negotiations for Free Trade Agreement (FTA) to boost bilateral trade and investment. Addressing the Indo-Canadian

Business Chamber in New Delhi today, Mr Goyal said, India sees considerable scope for collaboration with Canada in critical minerals, clean energy, nuclear energy and supply-chain diversification.

**(Byte - Piyush Goyal)**

Referring to the recent meeting between the Prime Ministers of both the countries during the G20 Summit, Mr Goyal said that both leaders agreed to begin negotiations for a high-ambition Comprehensive Economic Partnership Agreement and double bilateral trade by 2030. The Minister invited Canadian businesses to partner in country's journey toward becoming a developed nation by 2047.

**<><>DIPENDRA/1311**

**BS** **DP-1**
**24.11.2025**
**SHIVRAJ- AGRONOMY CONGRESS**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan said that the government is focusing on integrated farming for the benefit of farmers. Speaking at the inaugural ceremony of Sixth International Agronomy Congress in New Delhi today, Mr Chouhan said that integrated farming must be promoted for marginal farmers. He urged the agro scientists to make a plan related to integrated farming for the next five years.

**(Byte - Shivraj Singh Chouhan)**

The Minister highlighted that 46 per cent of country's population is still dependent on farming and emphasized the importance of research and data in agriculture to promote diversification of crops. The three-day event will feature plenary sessions, thematic symposia, lead lectures, poster presentations, an exhibition, and a dedicated Young Scientists and Students' Conference. The theme for this year is Re-envisioning Agronomy for Smart Agro-Food Systems and Environmental Protection.

**DRISHTI/DIPENDRA/1318 HRS**

**GAURAV** **EP-I**
**24.11.2025**
**RIJIJU-BHUTAN PM**

Union Minister Kiren Rijiju today met Prime Minister of Bhutan Tshering Tobgay. In a social media post, the Minister said that their discussion reflects the depth of India-Bhutan friendship and the values that both countries uphold. Mr Rijiju added that Bhutan's reverence for the Holy Buddha Relics continue to inspire harmony and connection between the people of the two countries.

The Minister reached Bhutan earlier in the day. He is leading a delegation for the return of Sacred Relics of Lord Buddha, which was brought to the Himalayan nation for public exposition. The relics from India were enshrined at the Grand Kuenrey Hall in Tashichhodzong as a special gesture for the Global Peace Prayer Festival, organised by Bhutan.

**<><>RISHU/1647 HRS**

**GAURAV : MEENU** **EP-I**

**24.11.2025**

**HARYANA-RAJNATH**

Defence Minister Rajnath Singh said that the message of the Gita is not limited to the borders of India; it is a universal scripture. The Gita has influenced the lives of all of us. The Haryana government is fully supporting the promotion of the Gita. Such events play an important role in awakening the consciousness of our young generation.

Shri Rajnath Singh was addressing the International Gita Conference organized today under the joint auspices of Kurukshetra University, the Ministry of External Affairs, and the Kurukshetra Development Board on the theme of "Swadharma" (devotion to duty, peace, goodwill, and the spirit of Swadeshi) as stated in the Bhagavad Gita.

The Defence Minister said that the teachings of the Gita are knowledge given more than 5,000 years ago for the upliftment of all humanity. If one wants to understand the soul of India, one must search for it in the dust of Kurukshetra. This land is not a part of geography. Even today, standing here, it feels as if Krishna's words still echo in the winds of Kurukshetra.

He said that the message of the Gita gives strength to people. Hope is spread even in despair. Referring to the Pahalgam incident, Shri Rajnath Singh said that India is in favour of peace but those who considered our tolerance as our weakness, Indians inspired by the message of Geeta, have given them a befitted reply with Operation Sindoor.

Earlier, the seminar was inaugurated with the lighting of lamps by Defence Minister Rajnath Singh, Swami Gyananand Ji Maharaj, Haryana Government's Transport Minister Anil Vij, Social Justice and Justice Minister Krishna Bedi, MP Naveen Jindal and other distinguished guests. During the programme, the Defence Minister also released the special issue of Journal of Haryana Studies and the conference souvenir. Earlier, on reaching Kurukshetra, Union Defence Minister Rajnath Singh inaugurated the Haryana Pavilion, Madhya Pradesh Pavilion and a hi-tech exhibition showcasing the achievements of the Haryana Government at the International Geeta Mahotsav.

**<><>Ashwani Kumar Sharma, Chandigarh,MAIL,1750 HRS.**

**GAURAV EP-II 24.11.2025**

**EVE MEN'S CRICKET**

In Men's Cricket, India were bundled out for 201 runs in their first innings by South Africa on day 3 of second and final Test at the Barsapara Cricket Stadium in Guwahati today. The visitors took a massive 288-run lead in the first innings to stamp their authority over the hosts.

In their second innings, South Africa were 26 for no loss at the draw of stumps this evening. At the end of the day's play, openers Ryan Rickelton and Aiden Markram were on the crease with the visitors extending their lead to 314 runs.

For India, from a relatively comfortable 95 for 1 this morning, the game suddenly went downhill as the Hosts lost the next six wickets for just 27 runs, slumping to 122 for 7. Pacer Marco Jansen dismantled India’s batting line-up with a six-wicket haul, dismissing Hosts for 201, as South Africa opted against enforcing the follow-on.

Earlier, South Africa made 489 runs in their first innings.

Wicketkeeper-batter Rishabh Pant is leading Team India in this match as regular skipper Shubman Gill was ruled out of the second Test due to a neck injury. South Africa had defeated India by 30 runs in the first Test of the two match series at Eden Gardens in Kolkata. <><><>

**SWATI/NET/1647 HRS**